ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

గోల్కొండ: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. శనివారం ఆయన టోలిచౌకీలోని తన కార్యాలయంలో లంగర్‌హౌస్, టోలిచౌకీ డివిజన్లకు చెందిన మజ్లిస్ నాయకులతో సమావేశమయ్యారు. తమ తమ ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తాను బస్తీలలో పర్యటించి స్థానికులను కలుసుకుంటున్నానన్నారు. దీనికి తోడు తన కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. ఏడాది కాలంగా ప్రజా దర్బార్‌లో వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరిస్తున్నామన్నారు. ఆయన వెంట రఫత్ హుస్సేన్, అబ్బాస్, మజీద్ ఖాన్ తదితరులున్నారు.

'సీఎం రేవంత్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారి'

గోల్కొండ: సీఎం రేవంత్‌రెడ్డి పక్కా రియల్ ఎస్టేట్ వ్యాపారి అని గచ్చిబౌలి భూములు అమ్మకానికి పెట్టడం దీనికి నిదర్శనం అని బీజేపీ జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శనివారం బీజేపీ అధిష్ఠానం పిలుపు మేరకు గుడిమల్కాపూర్‌లో బస్తీబాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్ తదితరులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రధాని మోదీ పాలన విజయాలను ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం గుడిమల్కాపూర్ పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకులతో ఆయన దిశానిర్దేశనం చేశారు. బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమామహేందర్, నాయకులు డిజ్వర్‌సింగ్, కార్వాన్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి టి.అమర్‌సింగ్, రాజు, ముఖేష్‌సాగర్, శ్రీకాంత్‌సాగర్ తదితరులున్నారు.

యువకులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి



జ్ఞాపికలు అందజేస్తున్న డీసీపీ చంద్రమోహన్, ఏసీపీ సయ్యద్ ఫయాజ్ తదితరులు

గోల్కొండ: యువకులు సేవా కార్యక్రమాల్లోపాల్గొనాలని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ జి.చంద్రమోహన్ అన్నారు. శనివారం కార్వాన్‌లో పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానం చేసిన వారికి, రక్తదాన శిబిరంలో సేవలు అందించిన వైద్యులు, వైద్య సిబ్బందికి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు సయ్యద్ ఫయాజ్, మహ్మద్ మునావర్‌తో పాటు పలువురు ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

సందడిగా రైతు మహోత్సవం



ఒక స్టాల్ వద్ద వినియోగదారుల సందడి

గన్‌ఫౌండ్రీ: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అగ్రి, ఆర్టికల్చర్ సొసైటీ, ఎగ్జిబిషన్ ఎకనామిక్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు మహోత్సవ-2025 సందర్శకులను అలరిస్తుంది. రెండవ రోజు అయిన శనివారం వివిధ జిల్లాల నుంచి వచ్చిన సందర్శకులు ఎగ్జిబిషన్‌లో వ్యవసాయ స్టాల్స్‌ను సందర్శించారు. అగ్రి హార్టికల్చర్ సొసైటీ చైర్మన్ సీహెచ్ సుధాకర్‌రావు హాజరై మారుతి డ్రోన్స్ స్టాల్‌ను ప్రారంభించారు. వ్యవసాయంలో డ్రోన్స్ వినియోగం, ఉపయోగాలపై రైతులకు విస్తృతమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. ఈ నెల 14వ తేదీ వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

108 నిమిషాల పాటు ఏకధాటిగా నృత్య ప్రదర్శన



గన్‌ఫౌండ్రీ: 108 నృత్య కళాకారులు-108 నిమిషాలు-108 కీర్తనలతో ఏకధాటి ప్రయత్నం శనివారం రవీంద్రభారతిలో జరిగింది. ఓం మ్యూజిక్ డ్యాన్స్, ఆర్ట్స్ అకాడమి, మైత్రి డ్యాన్స్ అకాడమిల సంయుక్త ఆధ్వర్యంలో చేసిన ఈ ప్రయత్నం ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటును దక్కించుకుంది. ఈ సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ బింగి నరేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రికార్డు పత్రాలను అందజేశారు. కళాకారుల నృత్య ప్రదర్శనలను పలువురు వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య కళాసమితి వ్యవస్థాపకులు జి.సుమలత, సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.



షక్కర్ గంజ్‌లో పూజలు చేస్తున్న నిరంజన్, వెంకటేష్ తదితరులు



పూజల్లో శశికళ, సతీష్ కుమార్ ముదిరాజ్, నర్సింగ్ జైస్వాల్



గుడిమల్కాపూర్‌లో..దేవర వంశీ తదితరులు



పాతబస్తీలో ర్యాలీలో పాల్గొన్న బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమామహేందర్ తదితరులు



మీరాలంమండిలో..



గోషామహల్‌లో..కార్పొరేటర్ లాల్‌సింగ్, బీజేపీ నేత ముక్కా కృష్ణాగుప్తా



సీతారామ్‌బాగ్‌లో..గోపాల్‌సింగ్, బద్రీనాథ్ సింగ్



గోడేకి కబర్ ఆంజనేయస్వామి ఆలయంలో.. బీఆర్ఎస్ నాయకుడు సురేష్ ముదిరాజ్

జై హనుమాన్

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో శనివారం హనుమాన్ జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. జై బజరంగ్‌బలి నినాదాలతో నగరంలోని పలు వీధులు హోరెత్తాయి. కాషాయ జెండా చేతబూని వందలాది మంది వీర హనుమాన్ విజయయాత్రలో ద్విచక్ర వాహనాలపై గౌలిగూడ రామందిరం నుంచి తాడ్బన్ హనుమాన్ ఆలయం వరకు ర్యాలీగా వెళ్లడంతో నగర వీధులు కాషాయమయంగా మారాయి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



ఆకాష్‌పురి హనుమాన్ ఆలయంలో కేంద్రమంత్రి బండి సంజయ్, ఆల పురుషోత్తమ్‌రావు



వీర హనుమాన్ విజయాత్రలో బీజేపీ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్



బందోబస్తును పర్యవేక్షిస్తున్న సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ పాటిల్, అడిషనల్ డీసీపీ రఘు, సంతోష్‌నగర్ ఏసీపీ మహ్మద్ గౌస్



గోషామహల్‌లో..బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్



ఆసిఫ్‌నగర్ సాబేర్‌నగర్‌లో..



రిసాల్ బజార్‌లో హనుమాన్ ఆలయంలో..



లాల్‌దర్వాజా పంచముఖి హనుమాన్ ఆలయంలో..



ఉప్పుగూడ కృష్ణారెడ్డినగర్ హనుమాన్ ఆలయంలో..



పూజల్లో రాజనర్సింహా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



హనుమాన్ శోభాయాత్రలో చిన్నారుల వేషధారణ



మీర్‌చౌక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌ను సన్మానిస్తున్న అశోక్‌గాంధీ



ఖైరతాబాద్ హనుమంతుడి ఆలయం వద్ద..



కార్వాన్‌లో.. దేవర శ్రీనివాస్ తదితరులు



షేక్‌పేటలో ఎంపీ అనిల్‌కుమార్ తదితరులు



కోట్ల అలీజాలో.. బీజేపీ నాయకుడు ప్యారసాని వెంకటేష్



లక్డీకాపూల్‌లో..



లాల్ దర్వాజా పూల్‌బాగ్‌లో..



ఆంజనేయస్వామిని ఉయ్యాలలో ఉంచి పూజలు చేస్తున్న దృశ్యం



మారుతి రెసిడెన్సీ దాసాంజనేయస్వామి ఆలయంలో..

మత సామరస్యానికి హైదరాబాద్ పెట్టింది పేరు

గోల్కొండ: మత సామరస్యానికి హైదరాబాద్ పెట్టింది పేరు అని గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. శనివారం గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారి వృత్తిపని వారి సంఘం మాజీ అధ్యక్షుడు వీరబ్రహ్మేంద్ర స్వామి సేవా సమితి చైర్మన్ బి.సాయిబాబాచారి ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం జరిగింది. టోలిచౌకీ తెలంగాణ ఫ్యామిలీ కౌన్సెలింగ్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హిందూ ముస్లింల మధ్య ఉన్న స్నేహ బంధానికి హైదరాబాద్ నగరంలో జరిగే పండుగలు నిదర్శనం అని అన్నారు. యువజన సంఘాల నాయకులే కాకుండా బస్తీలు, నాయకుల



ఈద్ మిలాప్‌లో ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ సైదులు తదితరులు

ప్రతినిధులు సైతం ఈద్ మిలాప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. గోల్కొండ ఇన్‌స్పెక్టర్ బి.సైదులు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, వీరబ్రహ్మేంద్రస్వామి సేవా సమితి అధ్యక్షుడు బి.శ్రీకాంత్‌చారి, టీఎఫ్‌సీఓ చైర్మన్ మహ్మద్ నజీబ్, మహంకాళి ఆలయ పూజారి సురేష్‌చారి తదితరులున్నారు.

వాణిజ్య పన్నుల శాఖ టీఎన్జీఓస్ అధ్యక్షుడు రహమత్ అలీ కుమార్తె వివాహ వేడుకల్లో గుడిమల్కాపూర్ కింగ్స్ క్లాసిక్ లో జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ హరిత, డిప్యూటీ కమిషనర్ దేవేందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, శ్రీనివాస్, మధు ముదిరాజ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. - అఫ్జల్‌గంజ్



సీనియర్ జర్నలిస్టు యాదగిరికి అవార్డు ప్రదానం

గన్‌ఫౌండ్రీ: నవభారత నిర్మాణ సంఘం, పాలడుగు నాగయ్య కళాపీఠంల సంయుక్త ఆధ్వర్యంలో విశ్వావసు ఉగాది వేడుకలను పురస్కరించుకొని శనివారం రవీంద్రభారతిలో తెలుగు కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు వరకాల యాదగిరికి అల్లూరి సీతారామరాజు స్మారక పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. మూడున్నర దశాబ్దాలుగా జర్నలిజంలో యాదగిరి అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డును ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. తెలుగు భాష పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారత వైమానిక దళ విశ్రాంత మేజర్ జనరల్ ఎం.శ్రీనివాసరావు, కవి తుమ్మ జనార్దన్, నిర్వాహకులు పాల్గొన్నారు.



అవార్డును అందజేస్తున్న జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి

సెలవు రోజూ దరఖాస్తుల స్వీకరణ

బంజారాహిల్స్: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయగా శనివారం కూడా ఈ కేంద్రాలు పనిచేశాయి. సంబంధిత అధికారులు ఇక్కడికి వచ్చిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సెలవు రోజు కూడా కేంద్రాలు తెరిచి ఉంచడం వల్ల చాలామంది అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. బంజారాహిల్స్



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

రోడ్డు నంబర్-12లోని సీఎంటీసీ బంజారాహిల్స్ వార్డు కార్యాలయంలో సంబంధిత అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. అన్ని వార్డు కార్యాలయాలు పనిచేశాయి.

మోదీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి

ఫిలింనగర్: భారతీయ జనతా పార్టీ నాయకత్వం పిలుపు మేరకు 'గావో ఛలో-బస్తీ ఛలో' కార్యక్రమంలో భాగంగా జూబ్లీహిల్స్ డివిజన్ దీన్‌దయాళ్ నగర్ బస్తీలో నేతలు పర్యటించి స్థానికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హనుమాన్ ఆలయంలో నిర్వహించిన 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనలో మౌలిక వసతుల కల్పనలో దేశం అద్భుతంగా పురోగమించిందన్నారు. రోడ్లు, రైల్వేలు, మెట్రో, విమానాశ్రయాలు గణనీయంగా అభివృద్ధి చెందాయన్నారు. ఉజ్వల యోజన, స్వచ్ఛ భారత్, గరీబ్ కల్యాణ్ యోజన వంటి అనేక సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో గొప్ప పరివర్తన తీసుకువచ్చాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఖైరతాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం వెంకటస్వామి, డివిజన్ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

